NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2009

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER II

Time: 2 hours 100 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 9 pages.
2. Read the instructions to each question carefully.
3. Answer all questions.
4. All answers must be in Telugu.
5. You may use the last 4 pages of the answer book for rough work. Strike off all rough work before handing in your answer book.

---

IEB Copyright © 2009 

1. వ భాగము

ఈ క్రింది ఇచ్చిన వాటిలో మీకు నచ్చిన 3/4 - 1 పేజి దాదాపు 75 నుండి 100 పదములు వచ్చేటట్లు వ్రాయండి.

1.1 మంచి అలవాట్లు

1.2 సంక్రాంటి పండుగ

1.3 ఈ ప్రపంచంలో ఉన్న, కొన్ని మంచి జంతువులు

1.4 నా కుటుంబము

1.5 సూర్యుడు

**30 marks**

IEB Copyright © 2009

2. వ భాగము

2.1 నీవు కాలేజీలో చదువుతున్నావు. నీకు హిస్టారిక్ ఎక్స్‌కర్షన్‌కు మరియు కొన్ని పుస్తకాలు కొనటానికి డబ్బులు కావాలి.
వాటికి R1000 నీ బ్యాంక్ ఎకౌంట్‌లో వేయమని అడుగుతూ "మీ నాన్నగారికి" ఒక ఉత్తరం వ్రాయి.

**లేక**

2.2 నీవు మీ స్నేహితుడికి/స్నేహితురాలికి "మీ క్రొత్త ఇల్లు" గురించి చెపుతూ ఒక ఉత్తరం వ్రాయి.

**[20]**

2.3 సరుకుల పట్టిక

నీ అమ్మకి క్రింద వ్రాసిన సరుకులు కావాలి. అవి కొనేందుకు ఒక పట్టిక వ్రాయి.

రెండు కిలోలు బియ్యం, ఒక కిలో చక్కెర
అర కిలో వెన్న , మూడు లిటర్లు నూనె
ఒక కిలో కంది పప్పు

**లేక**

2.4 ప్రకటన కాగితము

బడి పరిపాలించెడు సభ అందరి తల్లి తండ్రులతో సమావేశము, 28-08-09 న, సాయంత్రము బడిలో ఏర్పాటు చేసేను. అందరి తల్లి దండ్రులకు తెలియ పరచ వలెను. ఒక ప్రకటన కగితమును పంపు.

**[10]**

**30 marks**

IEB Copyright © 2009

3. వ భాగము

ఈ క్రింద ఇచ్చిన కథను చదివి ⅓ వంతుకు తగ్గించి వ్రాయండి.

# ఉగాది

ఉగాది తెలుగు వారి పండుగ. ఈ పండుగతో తెలుగు వారికి కొత్త సంవత్సరం ప్రారంభమౌతుంది. అందుచేతనే ఈ పండుగను 'సంవత్సరాది' అని కూడ అంటారు. తెలుగు వారే కాక మహారాష్ట్రులు, కన్నడిగులు కూడ ఈ పండుగను చేసుకుంటారు.

తెలుగు నెలలలో మొదటిది చైత్రము అని మీకు తెలుసు గదా! ప్రతి తెలుగు నెల శుక్ల పక్షంతో మొదలౌతుంది. కాబట్టి ఉగాది పండుగ చైత్రశుద్ధ పాడ్యమినాడు వస్తుంది.

ఈ పండుగ నాడు వేకువనే లేచి తలంటు స్నానం చేస్తారు. ఇలా చెయ్యటం వల్ల ఆయుస్సు వృద్ధి అవుతుంది అని ఆయుర్వేదం చెపుతున్నది.

ఈనాడు ఇంటిని మామిడాకు తోరణాలతోను పూలదండలతోను అలంకరిస్తారు. అందరూ నూతన వస్త్రాలు ధరిస్తారు.

పరగడుపున ఉగాది పచ్చడి తినటం ఈ పండుగ ప్రత్యేకత. ఉగాది పచ్చడిని వేపపూత పచ్చడి అని కూడ అంటారు.

ఈ పచ్చడిని వేపపూత, చింతపండు, చెరకు ముక్కలు, మామిడి పిందెలు, ఉప్పు, పచ్చి మిరపకాయలు వేసి చేస్తారు. అందుచేత ఈ పచ్చడిలో 'చేదు, పులుపు, తీపి, వగరు, ఉప్పు, కారము.' అనే ఆరు రుచులు ఉంటాయి.

జీవితంలో మనకు కలిగే తీపిలాంటి సుఖాలను చేదులాంటి కష్టాలను కూడా సమానంగా అనుభవించాలి అని ఈ పచ్చడి మనకు తెలుపుతున్నది. అంతేకాక ఈ వేప పూత పచ్చడి తినటం ఆరోగ్యానికి కూడ మంచిది.

నాటి మధ్యాహ్నం రకరకాల పిండి వంటలతో విందు భోజనం చేస్తారు.

సాయంత్రం గుడి ఆవరణలో పురోహితుడు పంచాంగం వినిపిస్తాడు. రాబోయే సంవత్సరంలో దేశ పరిస్థితులు ఎట్లా ఉంటాయో, పాడి పంటలు ఎట్లా ఉంటాయో చెపుతాడు. ఈ పండుగను పిన్నలు, పెద్దలు అందరూ సంతోషంతోనూ, ఉత్సాహంగానూ జరుపుకుంటారు.

**10 marks**

IEB Copyright © 2009

4. వ భాగము

ఈ క్రింద ఇచ్చిన "గాంధిజయంతి" సంభాషణ చదివి, అడిగిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

## గాంధి జయంతి

ఉపాధ్యాయుడు:—బాల బాలికలారా! రేపు అక్టోబరు 2-వ తేదీ గాంధి జయంతి. మీరందరు పెందలకడనే బడికి రావలెను.

చంద్రమౌళి:—గాంధి జయంతి అనగా ఏమో తెలియలేదండీ!

ఉపా:—తెలియదా! వినుడు. లోకమునకు మేలు చేసిన మహాత్ములు జన్మించిన దినమున జనులు పండుగ చేసికొందురు. ఆ పండుగకు జయంతి అనిపేరు. శ్రీరామజయంతి, శ్రీకృష్ణజయంతి ఇట్టివే.

ప్రకాశరావు:—గాంధి మహాత్ముడు మనకు ఏమి మేలు చేసెనండీ?

ఉపా:—దాదాపు రెండు వందల ఏండ్ల నుండి మన దేశమును ఆంగ్లేయులు లోబఱచుకొని ఏలుచుండిరి. గాంధి మహాత్ముడు చాల కష్టములుపడి ఆంగ్ల ప్రభుత్వమును ఇక్కడినుండి వెళ్ళగొట్టెను. మనకు స్వరాజ్యమును తెచ్చెను.

రామయ్య:— గాంధిమహాత్ముని పటము చూచితిని. ఆయన సన్నగా బక్క చిక్కి ఉన్నాడుకదా, ఆంగ్ల ప్రభుత్వమును ఎట్లు వెళ్ళగొట్టెనండీ?

ఉపా:—అదే ఆయనలో ఉన్న గొప్పతనము: ఆయన ఆయుధాలతో, సైన్యములతో ఆంగ్లేయులను వెళ్ళగొట్టలేదు. ఆయన హింసను ఒప్పుకొనడు. సత్యము, శాంతి, అహింసలే ఆయన ఆయుధములు.

రామయ్య:— ఆయనకు మంత్రములు ఏమైన వచ్చునేమో? మహాత్ములకు మంత్రములు వచ్చునని మా నాయనమ్మ కథలలో చెప్పుచుండును.

ఉపా:—ఇది కథ గాదు. ఆయనకు మంత్రశక్తులు లేవు. గాంధీమహాత్ముడు మన దేశీయులలో ఐకమత్యమును కలిగించెను. ప్రజలు ప్రభుత్వమునకు తోడ్పడుట మానిరి. ప్రభుత్వము నడచుట కష్టమయ్యెను. ప్రభుత్వమువారు కోపముతో చాలమందిని జైళ్ళలో పెట్టిరి. లాఠీలతో కొట్టించిరి. కాని ప్రజలు లక్ష్యపెట్టలేదు. కోట్లకొలది ప్రజలు ఒకటైయై 'మీరు మా దేశమును విడిచిపొండు' అని పట్టుపట్టిరి. ఆంగ్లేయులు 'ఇక నిలువలేము' అని వెళ్ళిపోయిరి. మనకు స్వాతంత్ర్యము వచ్చినది. ప్రజలలో ఇట్టి ఐకమత్యమును కలిగించుటకు గాంధిమహాత్ముడు ఎంతో శ్రమ పడవలసి వచ్చినది. అప్పటి ప్రభుత్వమువారు గాంధిగారిని ఎన్నోసారులు చెఱసాలలో పెట్టిరి.

IEB Copyright © 2009

ప్రకాశరావు:—పాపము! మనకొఱకు గాంధిమహాత్ముడు ఎంతకష్టపడెనో! ఆయన చాలీచాలని అంగవస్త్రము కట్టుకొనినట్లుగూడ చెప్పుదురు.

ఉషా:—అవును. మనది బీదదేశము. పేదలకు ఒడలినిండుగా కట్టుకొనుటకు వస్త్రములు ఎట్లు లభించును! కనుక గాంధిమత్ముడు తాను ఆ పేదవారి ప్రతినిధిని అని తెలుపుటకే అంగవస్త్రమును ధరించెను. ఆయన హరిజనులను పైకి తెచ్చుటకు ఎంతో కృషి చేసెను.

వెంకటపతి:—గాంధిమహాత్ముడు ఎప్పుడు పుట్టెనో-ఎక్కడ పుట్టెనో సరిగా తెలియదండీ!

ఉషా:— ఈ సంగతులు ముఖ్యముగా తెలిసికొనవలసినవే. మహాత్ముడు గుజరాతు ప్రదేశములో 1869 అక్టోబరు 2 వ తేదీని జన్మించెను. ఆయన పుట్టిన గ్రామముపేరు పోరుబందర్. మహాత్ముని పూర్తిపేరు చెప్పుడు చూతము.

చంద్రమౌళి:— గాంధిమహాత్ముడు.

రామయ్య:— కాదండి! గాంధీజీ.

ఉషా:— అదికాదు. ఆయనపేరు మోహనదాసు. తండ్రి పేరు కరంచద్. వారి ఇంటిపేరు గాంధి. ఇవి అన్నియు కలిపిన ఆయనపూర్తి పేరు మోహనదాసు కరంచందు గాంధి. ఆయన తల్లి పేరు పుత్లీ బాయి.

చంద్రమౌళి:— ఆయనను మహాత్ముడు అని అందురుకదా!

ఉపా:—ఔను. అది పేరుకాదు - బిరుదము. ఆయన మంచి నడవడినిబట్టి ప్రజలు ఆయనను 'మహాత్ముడు' అని గౌరవముతో పిలుతురు. మహాత్ముడు అనగా గొప్ప మనస్సు కలవాడు అని అర్థము.

ప్రకాశ:—రేపు ఉత్సవము జరుగును కాబోలు!

ఉపా:—రేపే అక్టోబరు 2వ తేదీ - గాంధిజయంతి. దేశము నలుమూలల ప్రజలు పండుగ చేయుదురు. మహాత్ముని పటమును ఊరేగింతురు. పగలు నూలు వడుకుదురు. సాయంకాలము సభలు జరుపుదురు. మహాత్ముని జీవితమునుగురించి పెద్దలు ఉపన్యాసములు చెప్పెదరు. మన బడియందు జరుగు సభలో మన ప్రధానోపాధ్యాయులు ఉపన్యసింతురు. మీరందరు తప్పక రావలెను.

4.1 ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

4.1.1 జయంతి అనగా ఏమి ?

4.1.2 గాంధి మహాత్ముడు ఎప్పుడు పుట్టెను ?

4.1.3 ఆయన పూర్తిపేరు ఏమి ?

4.1.4 తల్లిదండ్రులు ఎవరు ?

4.1.5 ధక్షిణాఫ్రికాలో మనుషులు ఎందుకు మహాత్ముడుని గర్వించాల్లి ?

**[5 × 4 = 20]**

IEB Copyright © 2009

4.2 ఈ క్రింది వాక్యములను ఆంగ్లంలో వ్రాయండి.

4.2.1 గురువు మాట మీఱరాదు.

4.2.2 దొంగ తనము చేయరాదు.

4.2.3 మంచి పనులు చేయవలెను

4.2.4 దేవుడు మనకు మేలు చేయును

4.2.5 మంచి వారిని దేవుడు కాపాడును.

**[5 × 2 = 10]**

**30 marks**

**Total: 100 marks**

IEB Copyright © 2009